నమస్తే తెలంగాణ
DISTRICT SUPPLEMENT

# సంగారెడ్డి

శుక్రవారం 24 నవంబర్ 2023
FRIDAY, NOVEMBER 24, 2023
SANGAREDDY
పేజీలు : 12
PAGES

'ఝురాసంఘం కేతకీ సంగమేశ్వరుడు కొలువైన ఈ నేలకు శిరస్సు వంచి నమస్కరిస్తున్నా. కాళేశ్వర ప్రాజెక్టుతో సింగూరుకు లింక్ చేసుకుంటున్నాం. కాల్వల పనులు పూర్తి అవుతున్నాయి. సంగమేశ్వర ప్రాజెక్టుతో లక్ష ఎకరాలకు సాగునీరు వస్తుంది'..అని బీఆర్ఎస్ అధినేత, ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖర్‌రావు అన్నారు. గురువారం జహీరాబాద్‌లో పట్టణంలో నిర్వహించిన ప్రజా ఆశీర్వాద సభలో అశేష జనాన్ని ఉద్దేశించి సీఎం ప్రసంగించారు. స్థానిక బీఆర్ఎస్ అభ్యర్థి మాణిక్‌రావును గెలిపించాలని ప్రజలకు విజ్ఞప్తి చేశారు. స్థానికేతరులకు ఓటేస్తే మన ఇజ్జత్ పోతదని, అందుబాటులో ఉండే మాణిక్‌రావును గెలిపించుకోవాలని కోరారు. తొమ్మిదేండ్లలో బీఆర్ఎస్ ప్రభుత్వం ఏం చేసిందో మీ కండ్ల ముందు ఉందని, సంక్షేమ పథకాలు ఇంటింటికీ అందాయన్నారు. వీటన్నింటినీ ఆలోచన చేసి ఓటు వేయాలని ప్రజలను కోరారు. బీఆర్ఎస్ ప్రభుత్వం వచ్చాక తాగునీటి కష్టాలు తీర్చుకున్నామని, సాగునీరు తెచ్చుకున్నామని, రైతులకు నాణ్యమైన కరెంట్‌ను ఇస్తున్నామని తెలిపారు. మరోసారి జహీరాబాద్‌లో బీఆర్ఎస్‌ను గెలిపిస్తే మరింత అభివృద్ధి చేస్తానని సీఎం హామీ ఇచ్చారు. - సిద్దిపేట, (నమస్తే తెలంగాణ ప్రతినిధి)/ జహీరాబాద్, నవంబర్ 23

- మన దగ్గర లీడర్లు లేరని వికారాబాద్ నుంచి తెచ్చుకున్నారా..?
- స్థానిక మనిషిని కాదని పరాయి వ్యక్తిని గెలిపిస్తే ఏమైనా ఇజ్జత్ ఉంటుందా..?
- జహీరాబాద్ తలరాతను మార్చే ఎన్నికలివి
- స్థానికుడైన మాణిక్‌రావును భారీ మెజార్టీతో గెలిపించాలి
- జహీరాబాద్ ప్రజా ఆశీర్వాద సభలో ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖర్‌రావు

కాళేశ్వరంతో
సింగూరు ప్రాజెక్టును లింక్ చేసుకుందాం..
ఏడాది పొడవునా
రెండు పంటలు పండించుకుందాం..
మంత్రిగా ఉన్నప్పుడు
జహీరాబాద్ ప్రాంతంలో తిరిగా..
ఏడాకుల చెరువును బాగు చేయించా...
వెయ్యి ఎకరాలకు సాగునీరు అందుతున్నది



- నారింజ ప్రాజెక్టును పర్యాటక ప్రాంతంగా అభివృద్ధి చేసుకుందాం
- మీ జిల్లా మంత్రి హరీశ్‌రావుతో కలిసి చేసే బాధ్యత నాది..
- వికారాబాద్‌లో చెల్లని రూపాయి... జహీరాబాద్‌లో చెల్లుతుందా..?

## పటాన్‌చెరుకు ఐటీ పరిశ్రమలు,
# మెట్రోరైలు తెస్తాం

- పటాన్‌చెరులో కాలుష్యరహిత పరిశ్రమలను పెద్దసంఖ్యలో ఏర్పాటు చేస్తాం
- పరిశ్రమల్లో పనిచేసే కార్మికులకు ఇండ్ల స్థలాలు అందజేస్తాం..
- కాంగ్రెస్ ఓటేస్తే మళ్లీ కరెంటు కోతలు, పవర్ హాలిడేలు
- మహిపాల్‌రెడ్డి మంచిమనిషి, భారీ మెజార్టీతో గెలిపించండి
- పటాన్‌చెరు ప్రజా ఆశీర్వాద సభలో ముఖ్యమంత్రి కేసీఆర్
- సభ గ్రాండ్ సక్సెస్.. భారీగా వచ్చిన జనం

లోపలి పేజీల్లో..



# సంగమేశ్వరతో..
# లక్ష ఎకరాలకు సాగునీరు

కేతకీ సంగమేశ్వరుడు కొలువైన నేల జహీరాబాద్



గురువారం జహీరాబాద్ ప్రజా ఆశీర్వాద సభకు హాజరైన జనం




-లోపలి పేజీల్లో..

## ప్రభంజనం

**అభివృద్ధికి పెద్దపీట వేసిన బీఆర్ఎస్‌కు** ఓటు వేయాలని పటాన్‌చెరు నియోజకవర్గ ప్రజలకు సీఎం కేసీఆర్ పిలుపునిచ్చారు. రాయి ఏదో, రత్నం ఏదో గుర్తుపట్టాలన్నారు. ప్రజల కోసం పనిచేసే మహిపాల్‌రెడ్డిని భారీ మెజార్టీతో గెలిపించాలని విజ్ఞప్తి చేశారు. గురువారం అమీన్‌పూర్ మండలం పటేల్‌గూడలో నిర్వహించిన ప్రజా ఆశీర్వాద సభలో సీఎం కేసీఆర్ మాట్లాడారు. బీఆర్ఎస్ ప్రభుత్వం అధికారంలోకి రాగానే పటాన్‌చెరు నియోజకవర్గంలో ఐటీ పరిశ్రమలను ఏర్పాటు చేస్తామన్నారు. విదేశీ పెట్టుబడులు తీసుకొచ్చి పెద్దసంఖ్యలో కాలుష్య రహిత పరిశ్రమలను ఏర్పాటు చేస్తామని చెప్పారు. మియాపూర్ నుంచి ఇస్నాపూర్ వరకు మెట్రోరైల్ ఏర్పాటు చేస్తామని తెలిపారు. నియోజకవర్గంలో 2.50 లక్షల కార్మికులకు ఇండ్ల స్థలాలు ఇస్తామని సీఎం కేసీఆర్ హామీ ఇచ్చారు. ప్రజల కోసం పనిచేస్తున్న, పటాన్‌చెరును అభివృద్ధి చేసిన బీఆర్ఎస్‌ను గెలిపించాలన్నారు. బీఆర్ఎస్ ప్రభుత్వం ఏర్పాటుతో పటాన్‌చెరు భవిష్యత్తు, ప్రజల తలరాతలు మారతాయని సీఎం కేసీఆర్ భరోసా ఇచ్చారు.
- సంగారెడ్డి, నవంబర్ 23 (నమస్తే తెలంగాణ)/ పటాన్‌చెరు



గురువారం అమీన్‌పూర్ మండలం పటేల్‌గూడలో నిర్వహించిన ప్రజా ఆశీర్వాద సభకు భారీ ఎత్తున హాజరైన జనం